సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విజయవంతంగా నడుస్తున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాఫర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :45,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, | సోమవారం 02 - 03 - 2026

## మార్చి 3న చంద్రగ్రహణం




- భక్తులకు టీటీడీ అలర్ట్
- మార్చి 1, 2 తేదీల్లో స్లాట్ సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నామన్న టీటీడీ
- వీఐపీ బ్రేక్, ఆర్జిత సేవలు సహా అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్లు వెల్లడి
- మార్చి 3న రాత్రి 8:30 నుంచి తిరిగి దర్శనాలు ప్రారంభమవుతాయన్న టీటీడీ

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. మార్చి 3వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు

- తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన
- గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచన
- ఎంబసీల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పాటించాలని పిలుపు

బహ్రెయిన్‌లోని తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏపీ స్పీకర్ అయ్యన్న

- అవసరమైతే కేంద్రంతో మాట్లాడి క్షేమంగా రప్పిస్తామని హామీ



గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ మేఘాలు అలుముకుంటున్న వేళ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ఇరాన్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడి తెలుగువారు భారత రాయబార

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన
- గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ
- రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష



రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగించుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. దేశ - మిగతా 2 లో

## అమెరికా, ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకార దాడులు



- మీకోసం నరక ద్వారాలు తెరిచి ఉంచుతున్నాం
- అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మరణం
- ప్రతీకారంగా గంటల వ్యవధిలోనే విరుచుకుపడ్డ ఇరాన్ సైన్యం
- కువైట్, దుబాయ్‌లోని అమెరికా బేస్‌లే లక్ష్యంగా క్షిపణి దాడులు
- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సహా పలు కీలక ప్రాంతాల్లో పేలుళ్లు
- యుద్ధం విస్తరించే ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. - మిగతా 2 లో

## ప్రపంచవ్యాప్తంగా 700కు పైగా విమాన సర్వీసులు రద్దు

- పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు... ఇండిగో 350 సర్వీసులు రద్దు
- అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ ఉద్రిక్తతలతో గగనతల మూసివేత
- గల్ఫ్ రూట్లలో ఆంక్షలు.. మూడు రోజుల్లో 350కి పైగా ఇండిగో విమానాలు రద్దు
- ఆసియా, యూరప్, అమెరికా మధ్య నడిచే విమానాలపై తీవ్ర ప్రభావం
- చుట్టు తిరుగుడు ప్రయాణాలతో విమానయాన సంస్థలపై ఆర్థిక భారం




పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు అంతర్జాతీయ విమానయాన రంగాన్ని కుదిపేస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణల కారణంగా పశ్చిమ ఆసియా గగనతలాన్ని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా విమాన రాకపోకలు స్తంభించాయి. ఆదివారం నాటికి భద్రతా కారణాల - మిగతా 2 లో

## ఒక్క దెబ్బకు 48 మందిని లేపేశాం

- అమెరికా, ఇస్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి
- ఒకేసారి 48 మంది ఇరాన్ అగ్రనేతలను అంతం చేశామన్న ట్రంప్
- ఇస్రాయెల్ సహా గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడుల పరంపర
- భారత్ నుంచి వెళ్లే 50కి పైగా ఎయిర్ ఇండియా విమానాలు రద్దు




"ఒక్క దెబ్బకు 48 మంది ఇరాన్ అగ్రనేతలను లేపేశాం.. ఇది మాకు అద్భుత విజయం" అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటన చేశారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.

## 'అబ్రహాం లింకన్'పై ఇరాన్ దాడి

- అంతా వట్టిదేనన్న అమెరికా సెంట్రల్ కమాండ్
- యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌పై దాడి చేశామన్న ఇరాన్
- ఇరాన్ ప్రకటనను ఖండించిన అమెరికా సెంట్రల్ కమాండ్
- క్షిపణులు నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని స్పష్టీకరణ
- మా ఆపరేషన్స్ యథాతథంగా కొనసాగుతున్నాయని వెల్లడి



ఇరాన్ అగ్రనేత ఖమేనీ మరణానంతరం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ప్రతీకార చర్యల్లో భాగంగా అమెరికాకు చెందిన భారీ విమాన వాహక నౌక 'యూఎస్ఎస్ అబ్రహాం లింకన్'పై దాడి చేశామంటూ ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా సైన్యం తీవ్రంగా ఖండించింది. - మిగతా 2 లో

## అమరావతి సమీపంలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ

- సీజేఐ చేతులమీదుగా శంకుస్థాపన
- ఒకేసారి 120 మంది జడ్జిలకు శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు
- రూ.165 కోట్ల వ్యయంతో 4.83 ఎకరాల్లో భారీ నిర్మాణం
- ఆధునిక హంగులతో అకాడమీలో నాలుగు ప్రత్యేక బ్లాకులు
- కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ సూర్యకాంత్, సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ న్యాయ వ్యవస్థ చరిత్రలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా ఆదివారం అమరావతి సమీపంలోని పిచ్చుకలపాలెం వద్ద ఏపీ జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది. రాష్ట్రంలో న్యాయమూర్తులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ అందించే లక్ష్యంతో, సుమారు రూ.165 కోట్ల భారీ వ్యయంతో ఈ అకాడమీని నిర్మిస్తున్నారు. మొత్తం 4.83 ఎకరాల విస్తీర్ణంలో, 2.05 లక్షల చదరపు అడుగుల నిర్మాణ వైశాల్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. అమరావతిలోని ఏపీ హైకోర్టుకు కేవలం 5.7 కిలోమీటర్ల దూరంలో, 50 మీటర్ల వెడల్పు కలిగిన రహదారి పక్కన ఈ అకాడమీని ఏర్పాటు చేస్తుండటంతో దీనికి అద్భుతమైన కనెక్టివిటీ ఉండనుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఒకేసారి 120 మంది ట్రైనీ - మిగతా 2 లో

## ఎంత ఘోరం.. ఎంత విషాదం.. వేట్లపాలెంలో అసలేం జరిగింది..?



- దారుణం వెనుక నిర్లక్ష్యం ఎవరిది?
- ముప్పై... నలభై... నలభై ఐదు... యాభై.. యాభై ఐదు... ఇవి నెంబర్లు కాదు.
- మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం

వెలుగుపూల కెమికల్ పగడ.. చీకటి చేసేసింది. పచ్చని గోదావరి తీరాన్ని మరో శివకాశిలా మరుభూమిగా మార్చేసింది. ఎంత ఘోరం..ఎంత విషాదం...? ఈ దారుణం వెనుక నిర్లక్ష్యం ఎవరిది? ముప్పై... నలభై... నలభై ఐదు... యాభై.. యాభై ఐదు... ఇవి నెంబర్లు కాదు. అన్ని అడుగుల దూరం మృతదేహాలు - మిగతా 2 లో

## దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

సీఎం చంద్రబాబు



- విజయవాడలో మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం
- న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి

అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. - మిగతా 2 లో

# ఎల్ఐసి ఏజెంట్ కుటుంబానికి సాయం

### వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లియాఫి సంఘం



వనపర్తి ప్రతినిధి, **మార్చి 01 (హంస కలంన్యూస్):** వనపర్తి ఎస్ఐసి బ్రాంచ్ లో సీనియర్ ఏజెంటుగా పనిచేస్తున్న పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామానికి చెందిన విజయ్ గౌడ్ జనవరి నెలలో బైక్ ప్రమాదం కాగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లియాపి సంఘం నాయకులు వనపర్తి పట్టణ కేంద్రంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వనపర్తి బ్రాంచ్ లియాఫీ యూనియన్ తరపున ఐదు వేల రూపాయలు మరియు హైదరాబాద్ డివిజన్ లియాఫీ తరపున ఏజెంట్ మిత్రుల సహకారంతో 25వేలు, తోటి ఏజెంట్ మిత్రులు 4వేలు మెత్తం 34వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వనపర్తి బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లకు ఎలాంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా లియాఫి యూనియన్ అండగా ఉంటుందని లియాఫి సంఘం అధ్యక్షుడు కృష్ణ, లియాఫీ సంఘం కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి ఆర్ జే. ప్రభాకర్,జోనల్ లీడర్ నరేందర్ రెడ్డి,డివిజన్ లీడర్ రామచందర్ యాదవ్, ఏబీఎం మహేష్,లియాఫీ నాయకులు రాములు యాదవ్ జనార్దన్ గౌడ్, రమేష్ గౌడ్,శ్రీనివాసులు యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి గోపాల్, డెవలప్మెంట్ ఆఫీసర్ గోవింద నాయక్ మరియు ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు జీవితంలో గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలి

### 25వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల రవి యాదవ్





వనపర్తి ప్రతినిధి, **మార్చి 01 (హంస కలంన్యూస్):** వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారిణి పద్మ, జగన్ అధ్యక్షతన వార్షిక మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 25వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ విద్యార్థినీలు జీవితంలో గొప్ప లక్ష్యాలను నిర్ధారించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. వసతి గృహంలో లభిస్తున్న సదుపాయాలు, వస్తువులను సక్రమంగా వినియోగించుకుని తమ ప్రతిభతో వసతి గృహానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే వసతి గృహ సంక్షేమ అధికారిణి తన సొంత ఖర్చులతో అందించిన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను కౌన్సిలర్ చేతుల మీదుగా విద్యార్థినీలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ జి.సి. రాజు, జిల్లా ఎస్సీ, ఎస్టీ బీసీ ఫోరం ఉపాధ్యక్షులు ఎస్. సంతోష్ కుమార్, కాలేజీ హాస్టల్ వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్, పెద్దమందడి వసతి గృహ సంక్షేమ అధికారిణి విద్యావతి, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొని విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ట్యూటర్లు, వసతి గృహ సిబ్బంది కమలమ్మ, సులోచన, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ దంపతులను సన్మానం

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ప్రతినిధి, **మార్చి 01 (హంస కలంన్యూస్):** ఉపాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన సుక్క.శేఖర్ దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఆర్.జి గార్డెన్ లో జరిగిన అభినందన సభలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సుక్క.శేఖర్ ఉపాధ్యాయునిగా కొనసాగుతూనే తమ సామాజిక వర్గం(కులం)కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో సామాజిక సేవలను చేసారని అన్నారు. వృత్తికి విరమణ కానీ సేవకు కాదన్న సత్యాన్ని నిజం చేస్తూ పూర్తి సమాజ సేవకోసం పూర్తి సమయాన్ని కేటాయించాలని కోరుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట పలుస.రమేష్ గౌడ్, వాకిటి.శ్రీధర్,బైరోజు.చంద్రశేఖర్,ఉందేకోటి.నాగేందర్,రామన్ పాడు.వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

# చోడవరం ఇందిరానగర్ లో ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం




**తుని మార్చి 01 (హంస కలంన్యూస్): చోడవరం నియోజకవర్గం కేంద్రం లోని ఇందిరానగర్ లో మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు జరిగింది. ముందుగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీ=రూా జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా, పిఠాపురం, వెట్లపాలెం గ్రామంలో నిన్న బాణాసంచా పేలుడులో మృతి చెందిన ప్రతి ఒక్కరి ఆత్మ శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలకా మల్లి బాబు మాదిగ సమన్వయ పరిచారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మీరూా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుచూరి ఘాటీలు మాదిగ సభాధ్యక్షులుగా వ్యవహరించారు . ఈ సమావేశంలో మీరూా సీనియర్ నాయకులు కొల్లి చిన్న అప్పారావు మాదిగ, వీజుఖీ నాయకులు నీటిపల్లి ముత్యాల రావు మాదిగ, ఈతలపాక మహాలక్ష్మి నాయుడు, కాకినాడ పరమేశ్వర రావు, ఈతలపాక అప్పన్న, గోటివాడ రవి, ఎలక వెంకట్, ఎలక రాజు, ఎలక పార్వతి, కంటిపాముల అప్పలనర్స, కండెల వరలక్ష్మి, స్థానిక కుల పెద్దలు, యువకుల , విద్యార్థులు పాల్గొన్నారు.**

# సైబరాబాద్ లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ డ్రైవ్..281మందిపై కేసులు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 1 - మార్చ్ -26:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 281 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 224 ద్విచక్ర వాహనదారులు,08 ఆటోలు,42 కార్లు, 07 హెవీ





వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---246మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,19 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,16 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.

**వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.**

మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (23.02.2026--28.02.2026) లో మొత్తం 218 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో13 మందికి జరిమానా, జైలు శిక్ష,05 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,200 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు

## డబల్ బెడ్ రూమ్ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన శ్రీ బి.యస్.కేశవ్

### డబల్ బెడ్ రూమ్ ఇళ్లను తప్పక స్వదినియోగం చేసుకోవాలి



గద్వాల్ జిల్లా బ్యూరో **మార్చి 01 (హంస కలంన్యూస్):** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి శివారులో 29వ వార్డుకు చెందిన రాజేష్ రేణుక గార్లకు మంజూరైన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శ్రీ బి.యస్.కేశవ్ హాజరై సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి తదితనంతరం ఇంటి యజమాని కుటుంబ సభ్యులు కేశవన్న గారికీ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం కేశవన్న ఇంటి యజమానికి కుటుంబ సభ్యులకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్కీ డిప్ ద్వారా సొంత ఇంటికల నెరవేరిన ప్రతి ఒక్కరూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జగదీష్ గోనెగండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వివాహ వేడుకకు హజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి గారు

### అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గారు



గద్వాల్ జిల్లా బ్యూరో **మార్చి 01 (హంస కలంన్యూస్):** ఈరోజు అలంపూర్ చౌరస్తాలోని శ్రీ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన..మానవపాడు మండల కేంద్రానికి చెందిన గంగు దామోదర్ రెడ్డి గారి కుమారుడు ( హేమంత్ రెడ్డి ఔవసం నవ్య )ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.లిబి

## BC టీచర్స్ అసోసియేషన్ 2026 నూతన డైరీ మరియు క్యాలండర్ ను ఆవిష్కరించిన శ్రీ బి.యస్.కేశవ్




గద్వాల్ జిల్లా బ్యూరో **మార్చి 01 (హంస కలంన్యూస్):** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని దీజ టీచర్స్ అసోసియేషన్ 2026 నూతన డైరీ మరియు క్యాలండర్ ను శ్రీ బి.యస్.కేశవ్ గారి స్వగృహంలో దీజ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ మరియు కమిటీ మెంబెర్స్ అధర్వంలో మర్యాద పూర్వకంగా కలిసి 2026 నూతన క్యాలండర్ మరియు డైరీ లను కేశవన్న చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దీజ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దీ.ఖ వెంకటేష్ సెక్రటరీ ప్రవీణ్ కమిటీ మెంబెర్స్ శ్రీధర్ నర్సింహులు ధనుజయ మహేష్ విజయ్ భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు గారు



గద్వాల్ జిల్లా బ్యూరో **మార్చి 01 (హంస కలంన్యూస్):** ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం చాగదోనలి గ్రామంలో ఇంజలి హనుమంతు అనారోగ్యంతో మృతిలి చెందాడు.. విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ,నూర్ పాషా, మద్దిలేటి,వీరశేఖర్ గౌడ్, బాబు, బాసు బొజ్జయ్య నాయుడు, సామెలు, బాబు, జగదీష్,బుడ్డయ్యగాళ్ళ నాగరాజు,గురు వీరేష్,తారపురం వెంకటేష్,మహేష్ గౌడ్,లోకేష్, ఆంజనేయులు, సిద్దు, మురళి, రవి, వీరేష్, రాజు, నరసింహులు,గోపాల్,మరియు తదితరులు ఉన్నారు....

## మాజీ సర్పంచ్ ఆర్మూర్ రామచంద్ర హండే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వినయ్ రెడ్డి



**మార్చి 01 (హంస కలంన్యూస్):** ఆర్మూర్ పట్టణ మాజీ సర్పంచ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వినయ్ కుమార్ రెడ్డి దంపతులు.,.. ఆర్మూర్ మాజీ సర్పంచ్ శ్రీ రామచంద్ర హండే దంపతుల పెళ్లిరోజు కార్యక్రమంలో పాల్గొని వారికి 45వ సంవత్సర పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన వినయ్ కుమార్ రెడ్డి దంపతులు. హండే దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నో చేసుకోవాలని ఆకాంక్షించిన వినయ్ కుమార్ రెడ్డి .... వారితో పాటు పాల్గొన్న ఆర్మూరు కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్ , కౌన్సిలర్ శాల ప్రసాద్ గారు, నాయకులు కొంతం మురళి , జిమ్మీ రవి తదితర కార్యకర్తలు అనుచరులు.

## విద్యార్థుల సంక్షేమం,మెరుగైన విద్యకే ప్రాధాన్యత

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి



మంచిర్యాల, **మార్చి 01 (హంస కలంన్యూస్):** సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం,సంక్షేమం,మెరుగైన విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలుర సమీకృత వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో ఆదివారం వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి భోజన సరఫరా,త్రాగునీరు,వసతి,వంటశాల ఏర్పాట్లను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించడం జరిగిందని,హాస్టల్ స్థాయిలో పర్యవేక్షణ,సమన్వయంలో తాత్కాలిక లోపం కారణంగా భోజన సరఫరా,కొంతమంది ప్రాథమిక సౌకర్యాలలో అంతరాయం ఏర్పడినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టడం జరిగిందని,విద్యార్థులకు నిరంతర నాణ్యమైన భోజన సరఫరా,శుద్ధమైన త్రాగునీరు,వసతి,వంటశాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వసతి గృహంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని,సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారి,సిబ్బందిని కఠినంగా హెచ్చరించడం జరిగిందని,భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే బాధ్యులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు జరిగిన సంఘటనకు బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నిరసనకు దిగిన గురుకుల విద్యార్థులు



మంచిర్యాల, **మార్చి 01 (హంస కలంన్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయికుంట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బీసీ సమీకృత బాలుర వసతి గృహంలో ఉండే విద్యార్థులు తమకు సరిపడా భోజనం పెట్టడం లేదని,నాసిరకం వంటలతో కడుపులు మాడుస్తున్నారని, వార్డెన్ తమ చేతనే వంట పని చేయిస్తున్నారని,హాస్టల్ లో అపరిశుభ్రత వల్ల అనారోగ్యాలకి గురవుతున్నామని మా సమస్యలకు పరిష్కారం చూపించాలని హాస్టల్ గేటు బయట కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని,మెరుగైన విద్యని,పరిశుభ్రమైన హాస్టల్ వాతావరణం కలిగించాలని కోరుతున్నారు. భావితరాల నిర్మాతలైన అయిన విద్యార్థులు ఇలా రోడెక్కి నిరసన తెలిపే దుస్థితికి కారణాలపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సి ఉంది.

## నిజాంపేట్ సర్కిల్‌లో రోడ్ల మరమ్మతులు తక్షణమే చేయాలి ఆకుల సతీష్ టీం డిమాండ్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 1 - మార్చ్ -26:** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారుల దుస్థితిపై ఆకుల సతీష్ టీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిజాంపేట్ నుండి బాచుపల్లి, బాచుపల్లి నుండి ప్రగతినగర్, ప్రగతినగర్ నుండి జేఎన్టీయూ వరకు ఉన్న మెయిన్ రోడ్లలో దాదాపు 50 నుండి 100 ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడి ఉద్యోగస్తులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిజాంపేట్ భవ్యసానంద్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వందల కోట్లు ఖర్చు చేసినప్పటికీ కనీసం ప్రధాన రహదారులను సైతం మరమ్మతు చేయకపోవడం డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రోడ్ల గుంతలను పూడ్చి, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా కాలనీలలో రోడ్ల పరిస్థితి అయితే ఎక్కడ చూసిన గుంతల మయమే అని, ప్రజలు కుంతల వల్ల వాహనాల మీద నుంచి పడిపోతున్న అధికారులు చీమకుట్టినట్టు కూడా లేదని,అలాగే మౌలిక వసతుల కల్పనలో విఫలమైన నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే అధికారిని నియమించాలని కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిజాంపేట్ సర్కిల్‌ను కలిపినప్పటికీ పారిశుద్ధ్యం, డ్రైనేజ్ సమస్యలు, గుర్రం డెక్క, మురికి నీరు, దోమల విస్తృతి, గుంతల రోడ్లు వంటి అనేక ప్రజా సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షణ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, వినయ్, సువాసిని శక్తి, శశి, హనుమయ్య, మురళి, ప్రసాద్, పాండు, సతీష్, ఎల్ల స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుమ శ్రీ డిజైనర్ స్టూడియో ను ఓపెన్ చేసిన కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు బండి రమేష్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 1 - మార్చ్ -26:** శేరిలింగం పల్లి నియోజక వర్గం నల్లగండ్ల డివిజన్ లో నవోదయ స్కూల్ ఎదురుగా కూకట్పల్లి నియోజక వర్గం వసంత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ గారి కోడలు నూతనంగా ఏర్పాటు చేసిన సుమ శ్రీ డిజైనర్ స్టూడియో ను ప్రాజజ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, వినోద్,జనార్ధన్, మక్కెల శ్రీను, భాను తదితరులు పాల్గొన్నారు.



# పీరియాడిక్ డ్రామాతో మలయాళ క్రేజీ స్టార్!

**విబిన్నమైన క్రైమ్ కామెడీ యాక్షన్ డ్రామాలతో దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న మలయాళ ఇండస్ట్రీలో యంగ్ స్టార్ టొవినోథామస్ ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్నాడు.**

మలయాళ ఇండస్ట్రీ కథబలమున్న సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన విషయం తెలిసిందే. విబిన్నమైన క్రైమ్ కామెడీ యాక్షన్ డ్రామాలతో దక్షిణాది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్న మలయాళ ఇండస్ట్రీలో యంగ్ స్టార్ టొవినోథామస్ ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్నాడు. సూపర్ హీరో స్టోరీతో చేసిన -మిన్నల్ మురళీ-, కేరళ వరదల నేపథ్యంలో తెరకెక్కిన -2018-, యాక్షన్ అడ్వెంచర్ మూవీ -ఏఆర్ ఎమ్, స్కై మార్షల్ యాక్షన్ థ్రిల్లర్ -ఐడెంటిటీ-, లోక చంద్ర చాప్టర్ 1- వంటి విభిన్నమైన సినిమాలతో మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ మంచి పేరు తెచ్చుకున్నాడు. ూశ్రీంశీ =ఝుఎ - తెలంగాణలో టికెట్ ధరల పెంపు.. హైకోర్టు 90 రోజుల రూల్.. ఎప్పుడూ విభిన్నమైన కథలు ఎంచుకుంటూ కొత్త తరహా సినిమాలకు శ్రీకారం చుట్టే టొవినో థామస్ ఇప్పుడు మరో పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు తెరలేపాడు. అదే -పల్లి చట్టంబి-. డిజో జోస్ ఆంటోనీ దర్శకుడు. -జన గన మన-, మలయాళీ ఫ్రమ్ ఇండియా వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న డిజో జోస్ ఆంటోనీ ఈ సారి 1950, 1960ల నేపథ్యంలో సాగే కథని ఎంచుకుని టివినో థామస్‌తో ఈ మూవీని చేస్తున్నాడు. పాన్ ఇండియా వైడ్‌గా భారీ స్థాయిలో రిలీజ్‌కు రెడీ అవుతున్న మూవీ ఇది. ూశ్రీంశీ =ఝుఎ - ఫోటోటాక్ : లవ్లీ బ్యూటీ మిర్రర్ షో అదుర్స్ దీన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నౌఫల్, బ్రిజేష్, చాణక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. కయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ మోషన్ పోస్టర్‌ని తాజాగా టీమ్ విడుదల చేసింది. టొవినో వాయిస్‌తో మొద లైన మోషన్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. వైట్ లుంగీ, మెరూన్ కలర్ షర్ట్ ధరించి, బారు మీసాలతో టొవినో పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్న తీరు సినిమాకు మంచి క్రేజ్‌ని తెచ్చి పెడుతోంది. మోషన్ పోస్టర్‌లోని విజువల్స్ చూస్తుంటే -పల్లి చట్టంబి- మరో కంటెంట్ డ్రైవెన్ మూవీ అని స్పష్టం చేస్తోంది. ూశ్రీంశీ =ఝుఎ - సంక్రాంతి విన్నర్స్: బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే.. 1950,1960 నేపథ్యంలో సాగే కథగా దీన్ని దర్శకుడు డిజో జోస్ ఆంటోనీ తెరకెక్కిస్తున్నట్టుగా తెలుస్తోంది. మోషన్ పోస్టర్‌లో టొవినో సీరియస్ లుక్, తన స్క్రీన్ ప్రజెన్స్ మూవీపై అంచనాల్ని పెంచేస్తోంది. పైగా ఈ మూవీని మలయాళంతో పాటు తమిళ, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లోనూ భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో కంటెంట్ ప్రధానంగా రూపొందుతున్న ఈ మూవీ రిలీజ్ డేట్‌ని కూడా మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 9న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు.

# బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే..

**ఈ ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద తెలుగు సినిమాలు కాసుల వర్షం కురిపించాయి. పెద్ద హీరోలతో పాటు మీడియం రేంజ్ హీరోలు కూడా తమ సత్తా చాటుతూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచారు.**



సంక్రాంతి విన్నర్స్: బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే..ఈ ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద తెలుగు సినిమాలు కాసుల వర్షం కురిపించాయి. పెద్ద హీరోలతో పాటు మీడియం రేంజ్ హీరోలు కూడా తమ సత్తా చాటుతూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచారు. పండుగ సెలవులను పక్కాగా వాడుకుంటూ, విడుదలైన వారం రోజుల్లోనే మెజారిటీ సినిమాలు సేఫ్ జోన్‌లోకి వచ్చేయడం విశేషం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ప్రస్తుత కలెక్షన్ల ట్రెండ్ చూస్తుంటే సంక్రాంతి విన్నర్స్ ఎవరనేది క్లియర్‌గా అర్థమవుతోంది.ముందుగా మెగాస్టార్ చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద ఊరమాస్ విధ్వంసం సృష్టించింది. ఈ సినిమా సుమారు 122 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో బరిలోకి దిగగా, కేవలం 6 రోజుల్లోనే ఆ మార్కును దాటేసింది. దాదాపు 26.93 కోట్ల లాభాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. వింటేజ్ చిరు కామెడీకి ఆడియన్స్ బ్రహ్మరథం పడుతుండటంతో లాంగ్ రన్ లో ఈ లెక్క ఇంకా పెరిగే అవకాశం ఉంది.ఇక ఈ సంక్రాంతికి అసలైన ట్విస్ట్ ఇచ్చింది నవీన్ పొలిశెట్టి సినిమా. ఆయన నటించిన 'అనగనగా ఒక రాజు' కేవలం 4 రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకుని అందరినీ షాక్ కు గురిచేసింది. 28 కోట్ల టార్గెట్‌తో వచ్చిన ఈ సినిమా, ఇప్పటివరకు 37.59 కోట్ల షేర్ సాధించి సూపర్ హిట్ స్టేటస్ అందుకుంది. సుమారు 9.57 కోట్ల లాభాలను ఖాతాలో వేసుకున్న నవీన్, తన కామెడీ టైమింగ్‌తో యూత్‌ను ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడంలో సక్సెస్ అయ్యారు.శర్వానంద్ నటించిన 'నారి నారి నడుమ మురారి' కూడా సైలెంట్‌గా వచ్చి డీసెంట్ హిట్‌గా నిలిచింది. 10.25 కోట్ల వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌తో రిలీజైన ఈ సినిమా, 7 రోజుల్లో గమ్యాన్ని చేరుకుంది. ఇప్పటివరకు వరల్డ్ వైడ్ గా 11.29 కోట్ల షేర్ వసూలు చేసి, సుమారు 1.04 కోట్ల లాభంతో కొనసాగుతోంది. అన్ని ఏరియాల్లోనూ బ్రేక్ ఈవెన్ దాటేయడంతో, డిస్ట్రిబ్యూటర్లు సేఫ్ జోన్ లోకి వచ్చేశారు.ట్రేడ్ అనలిస్టుల సమాచారం ప్రకారం, ఈ సినిమాలన్నీ దాదాపుగా అంచనాలను అందుకున్నాయి. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిరు సినిమాకు మాస్ ఆడియన్స్, నవీన్ సినిమాకు యూత్, శర్వానంద్ సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ తోడవ్వడం ఈ విజయాలకు ప్రధాన కారణం. గత ఏడాది సంక్రాంతితో పోలిస్తే, ఈసారి సక్సెస్ రేటు చాలా ఎక్కువగా ఉండటం ఇండస్ట్రీకి శుభపరిణామం అని చెప్పవచ్చు.ఏదేమైనా ఈ సంక్రాంతి సీజన్ ముగిసే సమయానికి బయ్యర్లంతా హ్యాపీగా ఉన్నారు. రవితేజ నటించిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా తనదైన శైలిలో వసూళ్లను రాబడుతుండగా, ప్రభాస్ రాజాసాబ్ మాత్రం టార్గెట్ విషయంలో చాలానే వెనుకబడింది. ఆ సినిమా ఇంకా దాదాపు 40% శాతం వెనక్కి తీసుకు రావాల్సి ఉంది. ఇక మిగిలిన వర్కింగ్ డేస్‌లో ఈ సినిమాలు ఎలా హోల్డ్ చేస్తాయో చూడాలి.

# మినీ డ్రెస్ లో బుట్టబొమ్మ అందాలు!



ఇకపోతే ప్రస్తుతం ఈమె ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో, రాజకీయ నాయకుడు విజయ్ దళపతి ఆఖరి చిత్రం 'జననాయగన్' చిత్రంలో నటిస్తోంది. దీఎ: ఝీుఎష్ట్రబ =వఎఎఎ । 20 జీుఅ 2026 4:14ూవీ ాష్ట్రుతీవ: 2010లో మిస్ యూనివర్స్ ఇండియా అందాల పోటీలలో పాల్గొన్న పూజా హెగ్డే.. 2012లో వచ్చిన 'ముగమూడి' అనే తమిళ చిత్రం ద్వారా నటన రంగ ప్రవేశం చేసింది. అటు తెలుగులో 2014లో నాగచైతన్య హీరోగా నటించిన 'ఒక లైలా కోసం' అనే సినిమాలో నటించి తన పాత్రకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అదే ఏడాది ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ తో కలిసి 'ముకుందా' అనే సినిమాలో నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న సమయంలోనే హిందీలో 2016లో హృతిక్ రోషన్ సరసన మోహెంజోదారో సినిమా ద్వారా హిందీ రంగ ప్రవేశం చేసింది. ూశ్రీంశీ =ఝుఎ - తెలంగాణలో టికెట్ ధరల పెంపు.. హైకోర్టు 90 రోజుల రూల్.. ఇకపోతే ప్రస్తుతం ఈమె ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో, రాజకీయ నాయకుడు విజయ్ దళపతి ఆఖరి చిత్రం 'జననాయగన్' చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది జనవరి 9వ తేదీన విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ జాప్యం వల్ల విడుదల ఆలస్యం అవుతుంది. ఇంకా ఈ సినిమా విడుదల తేదీ పై క్లారిటీ వెలువడలేదు. మరొకవైపు ఈమెకు సంబంధించిన ఒక విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. పూజ హెగ్డే మాట్లాడుతూ.. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఒక స్టార్ హీరో నా క్యారవాన్ లోకి వచ్చి నాపై చేయి వేశాడు. ఆ సమయంలో ఏం చేయాలో తెలియలేదు. అలా అని సైలెంట్ గా ఉండిపోలేదు. ఆ స్టార్ హీరో చెంప చెల్లుమనిపించాను. ఇక అదే సినిమాలో ఆ స్టార్ హీరో తో నాకు కొన్ని సన్నివేశాలు ఉన్నా.. డూపు పెట్టి సన్నివేశాలు కంప్లీట్ చేశాము .ఇక ఆ తర్వాత నుంచి అతడితో కలిసి నేను స్క్రీన్ షేర్ చేసుకోలేదు" అంటూ పూజా హెగ్డే తెలిపింది. అయితే ఇది ఆమె స్వయంగా తెలిపిందా లేక ఎవరైనా ఆమె ఐడి పై ఇలా కామెంట్లు చేశారా అన్న విషయంపై ఇంకా స్వష్ఠత రాలేదు. ూశ్రీంశీ =ఝుఎ - ఫోటోటాక్ : లవ్లీ బ్యూటీ మిర్రర్ షో అదుర్స్ మరొకవైపు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పూజా హెగ్డే షేర్ చేసిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. మినీ డ్రెస్ ధరించి మెట్లపై స్టైలిష్ లుక్ లో ఫోటోలకు ఫోజులిచ్చింది. స్టన్నింగ్ లుక్ లో పూజా హెగ్డే షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. బుట్టబొమ్మ ఎప్పుడూ తన అందంతో అభిమానులను ఆకట్టుకుంటుంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె తన ఫిట్నెస్ గురించి తాను తీసుకునే ఫుడ్ డైట్ గురించి చెప్పుకొచ్చింది. నేను ప్రతిరోజు పండ్లు తీసుకుంటాను. అలాగే రోటీ , సబ్జీ, చేపలు అంటే చాలా ఇష్టం. ముఖ్యంగా ఇంట్లో తయారు చేసింది ఏదైనా సరే నేను ఇష్టంగా తింటాను. ముఖ్యంగా నాకు పిజ్జా అంటే ఇష్టం. కానీ కాఫీ , సలాడ్ వంటివి ఇష్టం ఉండదు అంటూ పూజా హెగ్డే తెలిపింది.

# సమ్మర్ నుంచి మెగాస్టార్ బరిలోకి!

**మొత్తానికి మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో**

**-మనశంకరవరప్రసాద్ గారు- తో మరో బ్లాక్ బస్టర్ జమ అయింది.**

**సమ్మర్ నుంచి మెగాస్టార్ బరిలోకి!**



మొత్తానికి మెగాస్టార్ చిరంజీవి ఖాతాలో -మనశంకరవరప్రసాద్ గారు- తో మరో బ్లాక్ బస్టర్ జమ అయింది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన సినిమా సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది. ఇప్పటికే సినిమా 200 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. చాలా చోట్ల సినిమా బ్రేక్ ఈవెన్ అయిపోయింది. దీంతో నిర్మాతలు సహా అంతా సంతోషంగా కనిపిస్తున్నారు. గ్రాండ్ గా సక్సెస్ ఈవెంట్ కూడా ప్లాన్ చేస్తున్నారు. ఈ వేసవిలో చిరంజీవి నటించిన మరో చిత్రం -విశ్వంభర- కూడా రిలీజ్ అయిపోతుంది. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా వాయిదా పడింది.

కానీ సమ్మర్ లో ఎట్టి పరిస్థితుల్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. మరి చిరంజీవి-శ్రీకాంత్ ఓదెల ప్రాజెక్ట్ సంగతేంటి? అంటే అందుకు సమయం ఆసన్నమవుతుంది. మార్చి లేదా ఏప్రిల్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని శ్రీకాంత్ ప్లాన్ చేస్తున్నాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల నాని హీరోగా -ది ప్యారడైజ్- తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 70 శాతానికి పైగా పూర్తయింది. పెండింగ్ షూటింగ్ మరో రెండు నెలల్ఓ పూర్తి కానుందని సమాచారం. ఈ నేపథ్యంలోనే శ్రీకాంత్ సినిమాను లైన్ లో పెడుతున్నాడు.

ది ప్యారడైజ్ కు ముందే చిరంజీవి సినిమా ప్రకటన వచ్చింది. కానీ తాత్కలికంగా చిరు ప్రాజెక్ట్ ను పక్కనబెట్టి నానితో ముందుకెళ్లారు. చిరంజీవికి కూడా వేర్వేరు కమిట్ మెంట్లు ఉండటంతో? శ్రీకాంత్ ని హోల్డ్ లో పెట్టారు. -ది ప్యారడైజ్- ముగింపు దశకు చేరుకోవడం, చిరంజీవి నటించిన -మన శంకరవర ప్రసాద్ గారు- రిలీజ్ అవ్వ డం..-విశ్వంభర- షూటింగ్ పూర్తవ్వడంతో? తదుపరి పూర్తి చేయాల్సింది శ్రీకాంత్ ప్రాజెక్ట్ కావడంతో సంసి ద్ధమవుతున్నారు. -విశ్వంభర-కు సంబంధించి చిరంజీవి డబ్బింగ్ పనులు పూర్తి చేయాలి.

అలాగే ఆ సినిమా రిలీజ్ సమయంలో ప్రచారంలో జాయిన్ అవ్వాలి. ఆ రెండు పనులు కూడా పూర్తి చేస్తే చిరు పూర్తిగా ఆ ప్రాజెక్ట్ నుంచి రిలీవ్ అయినట్లే. నానితో శ్రీకాంత్ తెరకెక్కించేది కూడా భారీ యాక్షన్ థ్రిల్లరే. -రాక్షసుడు- తరహా కాన్సెప్ట్ అని ఇప్పటికే ప్రచారంలో ఉంది. ఈ సినిమాకు సంబంధించి చిరంజీవి గత చిత్రాలకంటే ఎక్కువ కష్ట పడాలి. చిరంజీవి లుక్ పరంగా మార్పు తీసుకొచ్చింది కూడా ఈ సినిమా కోసమేనని ఇప్పటికే ప్రచారంలో ఉంది. మెగాస్టార్ సెకెండ్ ఇన్నింగ్స్ లోనే ప్రత్యేకమైన చిత్రంగా శ్రీకాంత్ ప్రాజెక్ట్ నిలుస్తుందనే టాక్ ఫిలిం సర్కిల్స్ లో నడుస్తోంది.

# లవ్లీ బ్యూటీ మిర్రర్ షో అదుర్స్

లవ్లీ సినిమాతో 2012లో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి. మొదటి సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో వెంటనే అడ్డా సినిమాలో నటించే అవకాశం దక్కింది. అయితే అడ్డా సినిమా ఫ్లాప్ కావడంతో తెలుగులో ఈ అమ్మడికి ఆఫర్లు తగ్గాయి. ఆ సమయంలోనే కన్నడంలో చంద్రలేఖ అనే సినిమాతో ఎంట్రీ ఇవ్వడం ద్వారా లక్ కలిసి వచ్చింది. తెలుగులో పెద్దగా ఆఫర్లు రాని సమయంలో కన్నడంలో ఈ అమ్మడు బిజీ అయింది. దశాబ్ద కాలం పాటు కన్నడ సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి అక్కడ ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చాయి. కేవలం కన్నడ సినిమాల్లోనే కాకుండా అప్పుడప్పుడు ఇతర భాషల్లో కూడా సినిమా ఆఫర్లు రావడం తో అన్ని చోట్ల ఈమె కనిపిస్తూ వచ్చింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 15 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ బిజీగానే ఉంది. తెలంగాణలో టికెట్ ధరల పెంపు.. హైకోర్టు 90 రోజుల రూల్.. లవ్లీ సినిమాతో ఇండస్ట్రీలో అడుగు ఈ లవ్లీ బ్యూటీ ఇప్పటికీ బిజీగా ఉండటానికి కారణం ఆమె అందం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె సినిమా ఇండస్ట్రీకి అడుగు పెట్టి చాలా కాలం అయింది, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆమె అందం పెరుగుతూ వస్తుంది కానీ తగ్గడం లేదు అనేది చాలా మంది చేసే కామెంట్. అందుకే ఆమె ఇండస్ట్రీలో బిజీ బిజీగా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి నటన ప్రతిభ, అందుకు తగ్గట్టుగా నాజూకు అయిన ఫిజిక్ కావడంతో శాన్వి ఇప్పటికీ సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ హాట్ టాపిక్‌గా ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాల ప్రమోషన్ కోసం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతూ ఉంటుంది. అదే సమయంలో తన రెగ్యులర్ డే టు డే లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సైతం శాన్వి సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడం జరుగుతుంది. ూశ్రీంశీ =ఝుఎ - సంక్రాంతి విన్నర్స్: బ్రేక్ ఈవెన్ ఎన్ని రోజుల్లో ఫినిష్ చేశారంటే.. శాన్వి ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు వైరల్ తాజాగా శాన్వి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగానే ఈ అమ్మడి అందం ముందు అంతా ఆహా అనాల్సిందే. అలాంటిది ఇలా క్లీ వేజ్ షో చేస్తూ మిర్రర్ ముందు నిల్చుని ఫోజులు ఇస్తే ఇంకా ఏమైనా ఉందా అన్నట్టు ఈ ఫోటోలకు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ మిర్రర్ సెల్ఫీలో శాన్వి మరింత అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. శాన్వి ఇన్‌స్టాగ్రామ్‌లో గతంలో పోస్ట్ చేసిన అందాల ఆరబోత ఫోటోలతో పోల్చితే ఈ ఫోటోలు ఇంకాస్త అందంగా ఉన్నాయి అనిపిస్తోంది అంటూ ఆమె ఫాలోవర్స్‌తో పాటు పలువురు నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఇంత అందంగా ఉన్న శాన్వికి తెలుగులో ఆశించిన స్థాయిలో ఆఫర్లు దక్కక పోవడం విచిత్రంగా ఉంది అంటూ కొందరు తెలుగు ప్రేక్షకులు, తెలుగు నెటిజన్స్ ఈ ఫోటోలకు కామెంట్ చేస్తూ చర్చించుకుంటున్నారు. బ్లాక్ బస్టర్ హిట్..మెగాస్టార్ ఎమోషనల్ పోస్ట్! కన్నడ మూవీ త్రిశూలంతో.. ఈమధ్య కాలంలో కేవలం కన్నడంలోనే కాకుండా మరాఠీ, మలయాళ సినిమాల్లోనూ నటిస్తోంది. సినిమాలతో పాటు సమాంతరంగా ఈమె వెబ్ సిరీస్‌లు చేస్తే బాగుంటుంది అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వయసు పెరిగిన కొద్ది మరింత అందంగా కనిపిస్తున్న ఈ అమ్మడిని చూస్తే ముందు ముందు అయినా టాలీవుడ్‌లో ఆఫర్లు దక్కించుకుని, తెలుగు సినిమాలతో బిజీ అవుతుందా అని కొందరు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతానికి శాన్వి త్రిశూలం అనే కన్నడ సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా కాకుండా మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. అతి త్వరలోనే ఆ సినిమాలకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మరో వైపు ఒక తెలుగు సినిమా కోసం కూడా ఈమె వద్ద చర్చలు జ రిగాయని తెలుస్తోంది. అయితే ఆ సినిమా కన్ఫర్మ్ అవుతుందా లేదా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సి ఉంటుంది.



# పేరెంట్స్, భర్త.. రేణు దేశాయ్ ఎమోషనల్ పోస్ట్

సీనియర్ నటి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ సోషల్ వర్కర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒత్తిడిని అధిగమించేందుకు సామాజిక సేవను తన జీవితంలో భాగంగా మార్చుకున్నారు. ఓ ఎన్జీవో స్థాపించి మూగజీవాల సంరక్షణకు తన వంతు కృషి చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ.. వివిధ సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఉంటారు.ఎక్కడైనా జంతువులు ఇబ్బందుల్లో ఉన్నాయంటే, వెంటనే స్పంచి సహాయం అంంచేందుకు ప్రయత్నిస్తుంటారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడులు, వాటి నియంత్రణ, నిర్మూలన అంశం తీవ్ర చర్చకు దారి తీయగా..



ఆ వ్యవహారం ఏకంగా సుప్రీంకోర్టు వరకు చేరిం. వీధి కుక్కల నియంత్రణపై సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించిం. ఈ నేపథ్యంలో రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు, పెట్టిన పోస్టులు పెద్ద చర్చనీయాంశంగా మారాయి.సాధారణంగా కూల్ గా, నవ్వుతూ మాట్లాడే రేణు ఈసారి మాత్రం తీవ్ర ఆవేశంతో స్పంంచారు. వీధి కుక్కలను చంపడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో, కొందరు నెటిజన్లు ఆమెను తీవ్రంగా విమర్శించారు. దీనిపై స్పందిస్తూ రేణు దేశాయ్ తాజాగా భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం అ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కాశీలో గంగా నదిలో బోటింగ్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన రేణు, తన మనోవేదనను ఆ పోస్టులో వెల్లడించారు."నన్ను కాపాడటానికి అమ్మానాన్న, అన్నయ్య, భర్త ఎవరూ లేరు. తాజా అంశంలో నా తప్పు లేకున్నా కొంతమంది నన్ను విమర్శిస్తున్నారు. మీరు చేసే వ్యాఖ్యలపై తిరిగి స్పంంచను. నేను నమ్మే భగవంతుడు దగ్గర మాత్రమే నా బాధను చెబుతాను. ఆయన నా ప్రార్థన వింటాడన్న నమ్మకం నాకు ఉం. నేను తరచూ కాశీకి ఎందుకు వెళ్తానో మీకు అర్థమై ఉంటుంది" అని ఆమె రాసుకొచ్చారు.అంతేకాదు, వీధి కుక్కల విషయంలో తన పోరాటం కొనసాగుతుందన్న విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. "నేనెప్పుడూ నా వ్యక్తిగత హక్కుల కోసం పోరాడలేదు. కానీ వీధి కుక్కల విషయంలో పోరాటం ఆపను. కొన్ని కుక్కలు చేసిన తప్పు వల్ల వందల సంఖ్యలో వాటిని చంపాలనే నిర్ణయం సరైనది కాదు. ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకునే వరకు పోరాడుతూనే ఉంటాను" అని రేణు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై ఆమె ప్రెస్ మీట్ అనంతరం రాజకీయ పార్టీలో చేరనున్నారన్న వార్తలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అయితే ఆ ప్రచారాన్ని రేణు ఖండించారు. తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని, ఇది పూర్తిగా మూగజీవాల సంరక్షణ కోసం చేస్తున్న పోరాటమేనని స్పష్టంచేశారు. సామాజిక సేవే తన లక్ష్యమని, ఎన్ని విమర్శలు వచ్చినా జంతువుల కోసం పోరాటం కొనసాగిస్తానని రేణు దేశాయ్ మరోసారి తేల్చిచెప్పారు.